చిన్నకథ

బాధ్యత ★ ★

రచన
ఓగేటి
శివరామకృష్ణ

ఇంటి యజమాని పురుషోత్తంగారికి కాకినాడ బదిలీ అయింది. ఆయన కాకినాడ కార్యాలయంలో పెద్దతరహా వ్యక్తి అయాడు. 'ఆ చేమిటండీ! మాకంటె పెద్దవాళ్ళు మూడు వాటాల్లోనూ కాపురాలు చేస్తుండగా—కుఱ్ఱవాడ్ని నానెత్తిని మీరు బాధ్యత పెట్టడం ఏమిటి!' అన్నాడతను.

మనోవిరంగా భావించకండి! మీ భార్యా భర్తల శుచీ, శుభ్రం, ఆ వాటాల్లో వున్నవారెవ్వరికీ లేవు. తక్కుతోగోడా అని బ్రతుకుతున్నారు. అలాంటివాళ్ళకు యేలా అప్పచెప్పగలుగుతాను మీరే చెప్పండి. ఏలాగయినా, మీమా మేమూ నాటివాళ్ళం మంచీ చెడ్డా మీకూ మాకూ వుంటూంటుంది. అటువంటప్పుడు మనోకళ్ళకు బాధ్యత వప్పగించడం మేమిటి' అన్నాడు పురుషోత్తంగారు.

"సరేలెండి!"—బెట్టుగా నరసింహారావు అన్నాడు.

'చూశారూ! వీళ్ళు ఇళ్ళఅద్దెలు యివ్వటానికి ముప్పుతిప్పలు పెట్టి మూడు నెలవుల వీళ్ళు తాగిస్తున్నారు. మీ విషయం కొదవుకోండి మీరు టంచనుగా ఒకటోతారీఖు రాత్రి పువ్వుల్లో పెట్టియిస్తున్నారు! ఇక కొత్తగా నే కాకినేసిన వాటాలో ప్రవేశించాడు చూశారా చూస్తూంటే ఆయనా—వీళ్లూ కోడలిదిగానే కన్పిస్తున్నది. ఎవరేమనుకొన్నా బాధ్యత మీ నెత్తిని పెట్టి పోతున్నాం, గమక—అయితే తారీఖు నాటికయినా—మొత్తం నాల్గు వాటాల అదెలూ వసూలుచేసి మనియార్డరు చేస్తూంటాం. మిమ్మల్ని శ్రమపెడుతున్నా మనుకోండి పాటివాళ్ళి మరెవరికో చెప్పుకుంటాను చెప్పండి

అలానే లెండి అన్నాడు నరసింహారావు.

"మరో విషయం చూశారూ!—ఈమూడు వాటాల్లో దంపతులకూ కుచేల సంతానం! ఎడ్డిగా పాళ్ళు బ్రతకటమేకాకుండా యింటిని గూడా తగలేసి ఎచ్చేస్తారు మీరు పిల్లా జల్లా లేవాళ్ళు శుచి శుభ్రతలమధ్య పెరిగిన వాళ్ళు మీకు పిడిగా చెప్పక్కర్లేదనుకోండి మీరు కొంచెం ఏళ్ళను అజమాయిషీ చేస్తూండాలి! చూస్తూ పూరుకొన్నవక్షంలో యిల్లు నరకనాశనం చేసేస్తారు!'

పవడ్డు—మీరు బాధ్యతలన్నీ నానెత్తిని అందగుతున్నారు. నిర్వహించగలనో లేనో అని భయంగా" వుందన్నాడు నరసింహారావు.

"చిలకా గోరింకల్లాంటి భార్యాభర్తలు వయస్సులో చిన్నవాళ్ళయినా, బుద్ధి కిద్దరూ పెద్దవాళ్ళు. మరి విడిగా ఇంకేంచెప్పాలి-వాళ్ళనో కంటె కనిపెట్టకపోతే, ఇల్లు తగలేస్తారని చెబుతున్నానంతే!"

"సరేలెండి!"—అన్నాడు తిరిగి నిరసింహారావు

మరో చిన్నవిషయం'—

"మీటండి! :'—ఇంకా యెన్ని బాధ్యతలున్నాయో అని బాధపడుతున్నట్లుగా అన్నాడు నరసింహారావు!

'ఏంలేదులెండి! పర్వేది పాదులకాలం దక్కగా వానలు కురుస్తాయి. మీ భార్యా భర్తలు మంచి ఓపికకలవాళ్ళు మనదొడ్లో మట్టిబంగారం పరుచుకుంది. ఏవో ఈపాదులూ ఆ పాదులూ పెట్టుకోండి'

"అలాగే!"

'ఇది మీ మీద ప్రేమ చేత చెబుతున్నా అంతకంటె మరేంలేదు'

"అవునండి"

"మరి చెప్పేస్తా. నే చెప్పిన సంగతు లేమీ మరచిపోకండి"—

"అలానే"—

పురుషోత్తంగారు వెళ్ళిపోయారు!

"అమ్మయ్య" అంటూ యింట్లోకి ప్రవేశించాడు నరసింహారావు

"ఏమిటండీ అంతసేపు మీతో గొడిగా దాయన"—అంది జానకి

"ఏముంది యింటిబాధ్యత మన్ని మోయమన్నాడు"—నవ్వుతూ అన్నాడు నరసింహారావు!

"మన్నా"—ఆశ్చర్యం ప్రకటిస్తూ అంది జానకి

"అవును!"

'అంటే'—

'యజమానిత్వం స్వీకరించమని'—

జానకి నవ్వింది!

"ఈ దినంనుంచి నే యజమానిని"—

'నేను యజమానురాల్ని'— నవ్వుతూఅంది జానకి.

'అంటే!'

"ఆ రెండు కుటుంబాలవాళ్ళు కుళ్ళుకుళ్ళి ఏడుస్తారు. అందులో ఆ కాస్త్రీగారు మరీని; కొత్తగావచ్చినవాళ్ళెలాంటివాళ్ళో"—

"అంతా అంతే!"

"రేపటినుంచి వాళ్ళమీదకు యుద్ధానికి బయలుదేరాలన్నమాట!"

"మాయదారి బాధ్యత యుద్ధం చేయటానికా?"

"పైకి యుద్ధంచేయటానికిగా కన్పించకపోయినా, అంతరార్థం అదే!"

'అంటే'—అమాయకంగా ప్రశ్నించాడు నరసింహారావు

"పురుషోత్తంగారు మీతో యేమని చెప్పాడు?"

"చెప్పటాని కేముంది! ఇల్లు పరిశుభ్రత చూడమని అడ్డెకబ్బులు, అయిదో తారీఖునాటికి, వసూలుచేసి పంపమనిని"—

"అంతే యిక్కడుంది!—వాళ్ళు దాన్ని (పరిపుటిస్తారు; అదే సరిగా యివ్వరు ఇల్లు ఎరిశుభ్రంగా వుంచకు మనం నోరు చేసుకోవలసివస్తుంది!"

'బాగుంది!'—అన్నాడు నరసింహారావు!

'ఇప్పటికే ఆ కాస్త్రీల్లుగారి పెళ్లానికి—నేనంటే కన్నెర్రగా వుంది! ఆ అమ్మటు మధ్యనే కుచేల సంతానానికి నే నోచుకోలేదుగా!"

"వెధవ విడ్డలు పోనీ లెద్దూ!'

"రేపటినుంచి వచ్చే సంగతే అది మీకేం తెల్సు!'

"ఆయన చెప్పాడు కాబట్టి మన బాధ్యత మనం తీర్చుకుంటూవుందాం!"

'మాటల్లో మన బాధ్యత మనం నిర్వర్తించుకొన్నా, క్రియలో జరగొద్దూ'—

'జరగొద్దూ యేమిటి జరిగితీరాలి. బాధ్యతటూ మన నెత్తిని పెట్టిన తర్వాత, యజమాన్యత్వం స్వీకరించమన్న తర్వాత యింటి యజమానిగానే ప్రవర్తిద్దాం—

'సరే లెండి!'

'అన్నట్లు మర్చిపోయాను! దొడ్లో అంది కాస్త్రీతో పెళ్ళాం.

"ఏముంది ఇల్లు కాస్త చూస్తూ ఉండమన్నాడు" అంది జానకి.

"అలా మా ఆయనతోనూ చెప్పారే!" అంది బ్యాంకాయన పెళ్ళాం

"మర్యాదస్తులు కొంచెం యిల్లు జాగ్రత్తగా చూస్తూండండని మా వారితోనూ చెప్పాడు" అంది కమీషన్ ఏజంటుభార్య! 'పెద్దకుటుంబీకులు! గౌరవంగా బ్రతికేవారు! మిమ్మల్ని చూసి, ధైర్యంతో మేం యిల్లు వదులుకొని వెడుతున్నాం మీకంటె నరసింహారావుగారు ముందువచ్చినా. ఆయన కుటవారు! అమర్యాదకరమైన అందువల్ల అడేబూ, యితరత్రా గొడవలూ మీరు కొంచెంచూస్తూండండి ఎంతయినా పిల్లలున్న వాళ్ళయినా-పరిశుభ్రత మీయిండ్లోవున్నట్లుగా మేయిండ్లోనూవుండదు ఇంటిని ఒకకంట కనిపెడుతూండండి!" అని మా ఆయనతో చాలాసేపు చెప్పారట"—అంది కాస్త్రి పెళ్ళాం!

"అందరితోనూ చెప్పారట! అయితే యెవరికి వారే యీ యింటి పెద్దలు—అంది కమీషన్ ఏజంటు భార్య ఒక్క జానకి మినహా అంతా ఒక్క పెద్దవ నవ్వారు

అంతేలెండి! అంతా సరదాగా మనుషుకు పోతూంటాం! అంది కాస్త్రీభార్య .. దయార్ద్ర హృదయంతల దానిలాగ!

జానకి మరి ఊరుకుండలేక పోయింది! తన భర్తతో పురుషోత్తం గారెంతో చెప్పారు!

ఇళ్ళ అద్దెలు వసూలు చేయమన్నారు అయిదో తారీఖులోగా ఇల్లు పరిశుభ్రంగా వుంచమన్నారు. తగినసలహా లివ్వమన్నారు.

దొడ్లో పాదులు పెట్టుకోమన్నారు!

ఇదంతా భర్తచెప్పిందీ—జానకి—కలువుదాటు నుంచి. కొద్దో గొప్పో విన్నదీని!

మరి ఆలాంటప్పుడు-అంతా యెవరికి వారిమీదబాధ్యత వదలిపోయినట్లుగా మాట్లాడుకుంటూంటే నిజంగా బాధ్యత అప్పగించిపోయిన యజమాని భార్య అయిన తా నెట్లా వూరుకుంటుంది! ఎవరికి వాళ్ల గొప్పలు చెప్పుకుంటున్నప్పుడు తా నెందుకు చెప్పుకోకూడదు!

"అదికాదు ..."జానకి తీవ్ర స్వరంతో అంది! మావారిని, ప్రతినెలా అద్దెలు వసూలు చేసి పంపమన్నారు! ఇల్లు శుభ్రంచేయకుండా చూడమన్నారు!" అని

మొదట్లో అంతా విస్తుపోయారు!

కాస్త్రీ భార్య మాత్రం ."అది అందరితోనూ చెప్పారు ఏగా!" అంది!

"అది నేను యిదివేరు మీరంతా అద్దెలు మా ఆయనకు తెచ్చియివ్వాలి! పురుషోత్తంగారు అయిదోతారీఖులోగా దాన్ని తనకు పంపమన్నారు" అంది జానకి.

"ఎవళ్ళకి వాళ్ళే అధికారులు! పెద్దంతరం చిన్నంతరంలేదు" అంది గతంలోతాను మాట్లాడినమాట మర్చిపోయి అడ్డంగా కాస్త్రీభార్య!

"ఎవరూ యేమీ అధికారం కావాలనలేదు యజమాని బాధ్యత స్వీకరించుతానంటే చెప్పలేదు ఏదో పాటివాళ్ళమని, ఆయన నిర్వహించడంవల్ల బాధ్యత నెత్తిన వేసుకోటానికి మాదా రంగీకరించవలసి వచ్చింది"—అంది జానకి!

"వయస్సు లోనూ, తెలివి తేటల్లోనూ; కుటుంబంలోనూ అందరికంటే కాస్త్రీగారు పెద్దవారే అందరికంటే, చిన్నవారు మీవారు! ఆయనకు భాధ్యత అప్పచెప్పటమా? అదే మయినా గౌరవంగా వుంటుందో!" —బ్యాంకాయన భార్య అంది.

"జానకి, కోపం మరిదాచుకోలేకపోయింది! వయస్సుంతోనూ, సంతానంతోనూ, బాధ్యతకు సంబంధం లేదు మంచితనంతో మాత్రమే సంబంధం ఈబాధ్యత మేం కోరుకొన్నది కాదు వారిచ్చినదే"! అంది.

"కుఱ్ఱవాళ్ళు! ఈ బాధ్యత మీ దంపతులు తెందుకమ్మా! ఏదో పెద్దవారు కాస్తుబుగా వున్నారుగా! ఆయన కప్పగించండి!" అంది కమీషను ఏజంటు భార్య!

ఔ నన్నట్లుగా కాస్త్రి పెళ్లాం జానకి వయిపు చూసింది! జానకి కళంతా అర్థమయింది! ఇది కాస్త్రీగారి పెళ్లాం ఆడిస్తున్న నాటకం అన్న మాట

'పీల్లేదు! బాధ్యతటూ ఆయన మానెత్తిని పెట్టినప్పుడు ఆ మంచి చెడ్డలు మేమే చూసుకుంటాం!'—అంది నీరసగా జానకి!

'చూసుకో అమ్మా! ఈ యింటిని ఒక మూలకిచుట్టవు గాని అంటూ వినవిస నడుచుకుపోయింది కాస్త్రీ పెళ్లాం!

"నీ పని ఎడితాం!" అన్నట్లుగా కోర వులు చూస్తూ, నిష్క్రమించారు మిగిలిన వాళ్ళు

జానకి తెల్లపోయింది!

★

రాత్రి నరసింహారావుతో జానకి సంగతంతా చెప్పింది చెప్పి "మాయదారి బాధ్యత మన నెందుకండి! ఈ దినమే వాళ్ల ప్రారంభించారు యెత్తి పొడుపులు" అంది ఆమాయకంగా!

"పిచ్చిదానా! ఏ కెందుకంత భయం! ఏవో రంగంలోకి, ఏలాగా ప్రవేశించాం గనక మంచి చెడ్డలన్నీ తమని వదిలి పెట్తాం. అందులోనూ, బాధ్యతలటూ—మనకు యింటి యజమాని వప్పచెప్పినప్పుడు మనకు భయం దేనికి" అన్నాడు!

'అది కాదండీ! వాళ్ళు యిక మీదట ప్రతీదానికీ యెత్తి పొడుస్తూంటారు ఈ దినం పిల్లలమీద'—అంది జానకి!

'పిల్లలు లేరన్నట్లుగా, నీకు గాని, నాకు గాని లేనప్పుడు వా ళ్ళేవిధంగా అనుకుంటే మనకేం ..' అన్నాడు నరసింహారావు!

'అవు ననుకోండి వాళ్ళు పిల్లలు గల వాళ్లు

పిల్లలుసర్వం నాశనం చేస్తారు చేస్తూంటే చూస్తూ ఊరుకోలేం. ఏదో అంటాం! తిరిగి పిల్లలు లేనివాళ్ళని మాటలు మొదలు పెడ్తారు ఈమాయదారి బాధ్యత మన నెందుకండి!'

'మనకు పిల్లలు కావాలన్న కోరిక లేనప్పుడు, వా ళ్ళేవిధంగా యేడిస్తే యెవరికొచ్చారి! పురుషోత్తంగారు యిల్లు జాగ్రత్తగా చూడమన్నారు! చూద్దాం! అయిదో తారీఖు నాటికి అద్దెలు వసూలుచేసి పంపమన్నారు! పంపుదాం"

"ఇవ్వకపోతే!"

"ఇవ్వలేదని వ్రాద్దాం! ఆయన తర్వాత సంగతి చూసుకుంటాడు."

"సరే!"

"ఈ మాత్రం దానికే అంత దిగులు పడితే యేలా! ప్రొద్దుట పురాన కల్గించిన నువ్వు అలా లేకారవటమా! బాధ్యత నిర్వర్తించమన్నప్పుడు- దర్జాగా స్వీకరించాలంతే!"

"అలానే లెండి!"—అంది జానకి. తిరిగి పుస్తకం మార్చుకుని

★

పది రోజులకాలం గడచింది .. ఈ పది రోజుల కాలంలోనూ ఇంటివద్ద జానకి వంటరి దయింది కాస్త్రి పెళ్ళాం పలహారం మూడు వాటాల్లో వున్నవాళ్ళు జానకితో మాట్లాడటం మానేశారు

వాళ్ళు తనతో మాట్లాడనందుకు జానకి అంతగా ఎట్టింపుకో లేదు కాని యింటి అపరిశుభ్రత విషయంలో వాళ్ళతో మాట్లాడవలసి వచ్చింది

బ్యాంకాయన పెళ్ళాం, పెంట ప్రోగుచేసి దొడ్లో ఒక కుప్ప తయారు చేసింది నాలుగయిదు రోజులదాకా వాళ్ల నెమ్మదిగా తీస్తానని వుద్దేశంతో జానకి పూరుకుంది కాని రోజు మీద రోజు పెరుగుతున్న కొద్దీ కుప్ప పెద్దదవటం, దోమల రొదహెచ్చటం జరుగుతోంది!

జానకి నెమ్మదిగానే అవిడతో చెప్పింది 'పిన్నిగారూ ఆ కుప్ప అక్కడ తీయండండి' అని

"ఏం"—అన్నట్లుగా చూసింది అవిడ!

"కుప్ప పెద్దదయినకొద్దీ దోమలు పెరుగుతాయి చూడండి"—అంది అమాయకంగా జానకి!

శేషింటి యజమానురాలికి మించిపోయారే! కాస్త్రిగారి పెళ్ళాం అక్కడ పోయిమన్నది!" అందావిడ!

. కాస్త్రిగారి పెళ్ళాంపేరు ఈ సందర్భంలో వుపయోగించటం జానకి కిష్టంలేకపోయింది

"నే పోయివస్తాను"—

"అయితే యెవరి యిష్టప్రకారం నడవాలి!"

"నేను చెప్పినట్లు చేయండి! అందరి శ్రేయస్సుకోరి చెబుతున్నాను.

'కాస్త్రిగారి భార్యను కనుక్కొని చెబుతాను' 'అందావిడ'

జానకికి ఒళ్ళు మండి పోయింది "ఇల్లు మమ్మల్ని చూడమంటే, మర్య కాస్త్రిగారి పెళ్ళాం యెవరూ?" అంది జానకి! "ఎలాగయితే ఒక అధికారం వచ్చిందని"—అవిడ సాగదీసుకుంటూ యింట్లోకి వెళ్ళిపోయింది!

ఆ మధ్యాహ్నం అమ్మలక్కలంతా తన్ను నోట్లో వేసుకోటం, జానకి చెవులతో విందికాని ఒళ్ళుతో పూరుకుండిపోయింది ...

★

మరోదినం ..

కాస్త్రిగారి కుఱ్ఱాడు, తెల్లటి గోడలమీద "జీడికి రాశెవడు, రాసినవాడు గాడిద"—అని మసిబొగ్గుతో ఇష్ట మొచ్చినట్లుగా వ్రాస్తున్నాడు. కాస్త్రి పెళ్ళాం, బ్యాంకాయన భార్యా చూసి గూడా వాడ్ని ప్రోత్సహించాలనే తలంపుతో మాటాడక వూరుకొన్నారు!

కాని పరిశుభ్రమైన గోడ బొగ్గుతో పాడు చేస్తుంటే జానకి! చూస్తూ వూరుకుండలేక పోయింది!

"ఏం పని అది అబ్బాయి శుభ్రమైన తెల్లటి గోడల్ని నాశనం చేస్తున్నావ్!"—అంది జానకి!

'శుభ్రతంకం. గోడమీద ఏదో వ్రాసినంత మాత్రాన అంతగా కనురుకోవాలా అమ్మా!"- అంది బ్యాంకాయన పెళ్ళాం!

"ఏలాగ యితే అధికారం చేతిలోవున్నదని, యిష్ట మొచ్చినట్లుగా మాట్లాడితే వూరుకోమన్నావ్" అంది కమీషన్ ఏజంటు భార్య!

"కన్న వాళ్ళకు యేమైనా మనకారం వుంది యేడుస్తుందిగాని, గొర్లు వాళ్ళకేం తెలుస్తుంది! నా విడ్డరు యేంతస్సు చేశాడని అలా విరుచుకు పడతావమ్మా! మావాటా గోడమీద వాడు వ్రాశాడు నీకేం మర్య"

జానకి తెల్లబోయా అంది! 'ఇంటి బాధ్యత మమ్మల్ని చూడమన్నారు కాబట్టి చెప్పాల్సి వచ్చింది!' మేమూ మీతోటిపాటే, మా కీ గొడవే వుందేది కాదు'-అని

'బాధ్యతిట! బాధ్యత! చిన్నంతరం పెద్దంతరం యేమీలేదు

బాధ్యతవున్న వాళ్లు ఇలాగా ప్రవర్తిస్తారా! అందరికీ మంచి తనంగా పోతారు కాని"—అంది కాస్త్రి పెళ్ళాం!

"అందరకూ మంచి తనంగా పోక—నే నేం చేస్తున్నానండీ!"

"గోడమీద వ్రాసి పాడుచేయటమన్నదుకే అంత విసుకు ఎడుతున్నారే!"—అంది జానకి!

"ఏ వచ్చెమ్మో! మా పిల్లలు వాళ్ళ యిష్ట ప్రకారం నడుస్తారు! వాళ్ళు నడకాయింటటానికి వీల్లేదు మీ యిష్ట మొచ్చినట్లుగా చేసుకోండి'—అంది కాస్త్రి భార్య!

జానకి, కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి "సరే లెండి"—అంటూ యింటిలోకి వెళ్ళిపోయింది

తా మంతా యేదో గొప్ప ఎని చేశా మన్నట్లుగా, ఒక్కసారిగా నవ్వారు

★

రాత్రి నరసింహారావుతో కళ్ళ నీళ్ళు కార్చుతూ జానకి విషయం అంతా చెప్పింది

"అబ్బుదే చివాట్లూ చెప్పు చెల్పలిదా కావచ్చాయన్నమాట!" అన్నాడతను!

'చివాట్లేమిటి! ముఖం కంది పోతేను! వాళ్లు యిల్లు తగలేస్తూంటే చూస్తూ యేలా వూరుకోను చెప్పండి-ఎవళ్ళకు వాళ్ళు తమ స్వంత యిల్లుగా భావించి మసలుకుంటున్నారు."—అంది జానకి!

"రేపామొగాళ్ళతో మాట్లాడుతారే"

'వాళ్ళు మాత్రం'

'అవును భర్తలు-భార్యల చేతుల్లో కీలు బొమ్మలు గదా!"

"మనలాగే!

"—ఏమయినా రేపు తీవంగా చెప్పండి!'

'అలానే'—అన్నాడు నరసింహారావు ...

★

మర్నాడు—

మూడు వాటాల్లో మనుష్యులతో నరసింహారావు విడివిడిగా యింటిని జాగ్రత్తగా వారుచూడమని చెప్పాడు చూశారూ! ఆయన యేదో పాటివాడి నన్న అభిమానం కొద్దీ! నన్ను చూస్తూండమని చెప్పిపోయాడు తెల్లటి గోడమీద నల్లటి మన్నవరిశే ఆయన ప్రాణం చిప్పుక్కు మంటుంది కొంచెం శుభ్రంగావుండమని చెబుతున్నా నంతే... మరో విధంగా అనుకోకండి"—అని.

"మా బాధ్యత మాకు తెలుసు లెండి"—అన్నాడు కాస్త్రి

"మీ బాధ్యత మీకు తెలుసున్నా, యింటి నుంచి చెడ్డలు చూడమన్నారు గనక—నా బాధ్యతతో నేను చెబుతున్నా"—అన్నాడు నరసింహారావు!

"మా పిల్లలంత నెమ్మ దయినవాళ్ళు యీ ప్రపంచంలో లేరు! వాళ్ళు అసలు జాగ్రత్తగా వుంటారు, అది నాకు తెలుసు! మీ యిష్ట మొచ్చినట్లు చేసుకోండి"—అన్నాడాయన!

"సరే అయితే!"—అన్నాడు నరసింహారావు.

బ్యాం కాయన: "అవునండి. పిల్లలున్న వాళ్ల యిళ్లు పాడుచేస్తారు కాని మరి వాళ్ళ కిలా అదే చిన్నవన్నట్లు పాడవటానికి వచ్చినకు తీరవలసిందే" అన్నాడు

కమీషను ఏజంటు: "నేను చాలాచోట్ల వుండివచ్చాను. ఎక్కడా యెవరిచేతా ఒక్క మాటయినా పడలేదు. కొంచెం మనుష్యులు మంచిచెడ్డ లాలోచించి మీరు ప్రవర్తిస్తూండటం మంచిది" అన్నాడు.

ముగ్గురు మూర్తుల మాటలతో నరసింహారావు తల తిరిగి పోయింది.

పురుషోత్తంగారు బాధ్యత వప్పగించినప్పుడు, గ్రహించడం తేలిక అయింది కాని, నిర్వర్తించటం బహు కష్టంగా తయారైంది తన భార్యకు ఆడవాళ్ళు కళ్ళపు లంటినట్లుగానే—

వాటాల్లోవుండే మగవాళ్ళంతా తనకు విరోధులయ్యారు! వాళ్ళంతా—తను మీద కక్షకట్టి సాధించ ప్రయత్నిస్తున్నారు

అటువంటప్పుడు—

బాధ్యత అనే ఆయుధం చేతులోవున్న తాను వెనుదీయటం దేనికి!

అక్కడ వచ్చే ప్రతీ సంఘటననూ ఉపయోగ పర్చుకోవాలి! కక్షసాధింపాలి ..

ఈ నిశ్చయానికి వచ్చాడు నరసింహారావు

సమయంకోసం యెదురు చూస్తున్న భార్యా భర్తలు పాదుల సంగతే మరిచిపోయారు.

★

సమయంకూడా వచ్చేసింది

అయిదోతారీఖు వచ్చింది ...

రెండోతారీఖునాడు, విద్యుత్ దర్శం నెరవేర్చుకోనేవాడులాగ . అదే రికవకపనికని తామ నాలుగైదు, తారీఖుల్లో పురుషోత్తం గారికి మనియార్డరు చేయాలని నరసింహారావు చెప్పారు.

అప్పుడు "ఊ" కొట్టిన వ్యక్తులు అయిదో తారీఖున, తలక్రిందులుగా మాట్లాడాడు.

నాకు జీతం యిరవై అయిదో తారీఖుదాకా రాదు! అప్పటివరకూ యివ్వను. మీ యిష్ట మొచ్చినట్లు చేసుకోండి"—అన్నాడు కాస్త్రి

"మీ కివ్వటం నా కిష్టంలేదు. ఆయనకే ఎం ఓ చేస్తాను"-అన్నాడు కమీషను ఏజంటు!

"అందరూ అలా అంటే నే నేం చేసేది! వాళ్ళతోబాటే నేనును"—అన్నాడు బ్యాంకాయన

"సరే అయితే!"—అన్నాడు నరసింహారావు

దొరికిన ఈ అవకాశాన్ని నరసింహారావు పూర్తిగా వినియోగించుకొన్నాడు.

పురుషోత్తంగారికి, మూడు వాటాల్లో వాళ్లు వచ్చ్తించే విధం తెల్పుచేస్తూ, ఉత్తరం వ్రాశాడు అత డాపుత్తరంలో ఈ విషయాలుకూడా వ్రాశాడు, 'వాళ్ళు నామాటగాని, మా ఆవిడ మాటగాని వినరు! ఇల్లు సర్వనాశనం చేస్తున్నారు! అద్దె యివ్వమంటే ఇవ్వమంటున్నారు మీరు అప్పగించిన బాధ్యత స్వీకరించటానికి అర్హంతరంలేదు.కాని, మీరు వాళ్ళతో నా సంగతి చెప్పక పోవటంవల్ల తుంటరి పనులు చేయటం జరుగుతున్నది మీరొకమాటు బయలుదేరివచ్చి .వాళ్ళకు నాల్గు మాటలు చెప్పి వెళ్ళండి. ఏదో మీకు కావలసినవాళ్ళనగక బాధ్యత నిర్వర్తించటానికి యెప్పుడూ సిద్ధం'—

పురుషోత్తంగారు మరి నాల్గురో జు తో బయలుదేరి వస్తున్నట్లుగా నరసింహారావుకు ఉత్తరం వ్రాశాడు

'ఆయన వస్తున్నారుగా! బుద్ధిలేకా వాళ్ళకు

"ఆ పెద్దనం మాచేతిలో పడేస్తే మేం యీ యింట్లో వుంటాం . లేకుంటే, మీరు వాటాల్లో వాళ్ళం లేదిపోతాం!" అన్నాడు నరసింహారావు

"ఏమండోయ్. ఒక చోట మాటా యిస్తున్నాయ్! ఇంటిని యే విధంగా చూసుకోవాలో మాకు తెలుసు!" అన్నాడు కమీషను ఏజంటు!

"విశాని కాలోచిస్తే, పిల్లలున్నవాళ్ళ శుభ్రత మరెవళ్లకి వస్తుందట ఈ నాటికి బయటదేరారో "పెద్దమనిషి"—అన్నాడు బ్యాంకాయన

"సరేలెండి! ఆ సంగతి తేలిస్తానా!"—అంటూ నరసింహారావు పున్న వాటా దగ్గర కొచ్చాడు పురుషోత్తంగారు!"

నరసింహా రావింకా రాలేదు!

జానకి వీధి గదిలో కూర్చుని, మూర్తు లన్నమాటలన్నీ విందీ!

పురుషోత్తంగా రెక్కడ తిరిగి పోతారో అని ఆమెకు భయం ఎట్టుకుంది.

"ఇంకా రాలేదమ్మా!"

"లేదండీ! వచ్చే వేళయింది! లోపలికి రండి!"

"వస్తానమ్మా! అలా బజారు వెళ్ళి"—అని అయన వెళ్ళిపోయాడు.

★

సరిగ్గా సందు మలుపులోనే నరసింహారావు, పురుషోత్తంగారికి కన్పించాడు. అతడు యేమేమో వాళ్ళను గురించి చెప్పదామని అనుకుంటూండగానే ఏమండీ! నరసింహారావుగారూ వాళ్ళను హడల గొట్టేస్తున్నారట"—అన్నా డాయన! నరసింహారావు తెల్లబోతూ! "ఆదేమిటండోయ్!" అన్నాడు

'ఏమిటేమిటి వాళ్ళంతా ఒకటే గోల!-

"అయితే యిల్లు నాశనం చేస్తూంటే చూస్తూ వూరుకోమంటారా?"

"అది కాదండీ"

"మరేమిటి!"

"చూసి చూడకుండా పోతూండాలి!"

"మీరే కదా! ఇంటిని శుభ్రంగా వుంచేట్లు చేయమన్నారు! అద్దెలు వసూలు చేసి పంపమన్నారు!"

"అవునండీ! అయితే అంత తీవ్రంగా మీరు బాధ్యత గ్రహిస్తారని నేననుకోలేదు!"

మీరు చెప్పినట్లుగానే మేం పనులు కొన్నాం దాని మూలకంగా వాళ్ళతో విరోధం గూడా తెచ్చుకొన్నాం!"

"సరే లెండి మీ రంతా వద్దనుపోవాలి! మేం యేలాగూ యిక్కడ లేంగదా!"

"అంటే"—

"ఆ పెద్దాయన కాస్త్రిగారు యింటి బాధ్యత చూస్తానంటున్నారు .. ఆయన మనిషన సరే యండి—"

"ఆదేమిటి"—

"ఆ బాధ్యత తన కప్పగించకపోతే—వాళ్లు యిల్లు కాళీచేసి వెళ్ళిపోతారట ఇల్లు కాళీ అయితే నాకు అరవైరూపాయల నష్టం"

నరసింహారావు సంగతంతా గ్రహించాడు! పురుషోత్తంగారు వాళ్ళకు దాసుడై పోయాడు

"అందుకని వాళ్ళకు బాధ్యత అప్పగించమంటారా?"

"అవునండీ!"

"నా కాలా అప్పగించటం యిష్టంలేదు"—

"నా కోపం తప్పదు"—

"నే నలా చేయను. నేనే చూస్తూంటాను."

"అలా వీల్లేదు—"

"ఆ పెద్దాయన కాస్త్రిగారు యింటి బాధ్యత చూస్తానంటున్నారు .. ఆయన మనిషన సరే యండి—"

"ఆదేమిటి"—

"ఆ బాధ్యత తన కప్పగించకపోతే—వాళ్లు యిల్లు కాళీచేసి వెళ్ళిపోతారట ఇల్లు కాళీ అయితే నాకు అరవైరూపాయల నష్టం"

"అందుకని వాళ్ళకు బాధ్యత అప్పగించమంటారా?"

"అవునండీ!"

"నా కాలా అప్పగించటం యిష్టంలేదు"—

"నా కోపం తప్పదు"—

"నే నలా చేయను. నేనే చూస్తూంటాను."

"అలా వీల్లేదు—"

"సరే వాళ్ళ బెదిరింపులకు మీరులొంగిపోయారు నేనూ ఆ ఎత్తులో వాటా ఖాళీ చేయాల్సి వుంటుంది—" అన్నాడు నరసింహారావు పురుషోత్తంగా కొక్క క్షణం ఆలోచించి "సరే అయితే—!" అన్నాడు

ఇంతకాలం మీతో కలిసిమెలిసి వున్నందుకు, బాధ్యత స్వీకరించమని కోరిన వెంటనే గ్రహించనందుకు అది ప్రతిఫలమన్నమాట!

"నే ఖాళీ చేయమనటం లేదుగదా!"

"అదే త్రిప్పి చెబుతున్నారు!"

"బాధ్యత మీరు పుచ్చుకుంటే—మూడు వాటాల్లోవాళ్లువెళ్ళిపోతారు వాళ్లస్వీకరిస్తే మీరు వెళ్ళిపోతారు! మొత్తంమీద ఆలోచించి చూస్తే మీరు ఖాళీ చేయటమే నాకు లాభం గదా!"

"మన పూర్వ పరిచయం మన దూర బాంధవ్యంసంగతి మరచి పోయారన్నమాట!"

అవన్నీ గుర్తున్నాయ్! అయితే స్వార్థం ముందవన్నీ యెంతండీ! మీరు ఖాళీ చేస్తే యిరవై రూపాయలు నష్టం, వాళ్ల ఖాళీచేస్తే అరవై రూపాయలు నష్టం అన్నాడు కాసేపు పురుషోత్తంగారు!

పరే అయితే ఈ రాత్రే యిల్లు ఖాళీ చేస్తానంటూ తిరిగి వూర్లోకి వెళ్ళాడు. నరసింహారావు

తెల్లబోతూ హోటల్లోకి వెళ్ళాడు పురుషోత్తంగారు

మరోగంటకు నరసింహారావు మూడు ఇళ్ళలో యింటికి వచ్చి "జానకి వెంటనే మనం యిల్లు ఖాళీ చేయాలి అన్నాడు

"ఏం అండీ ఆయన వచ్చారు" అంది తెల్లబోతూ!

అంతా అయింది ముందుసామాను సర్దు.

ఆరగంటలో సామాను ఇళ్ళలో సర్దటం పనితం అయిపోయింది. అప్పుడే హోటలు నుంచి భోజనం చేసి వచ్చారు పురుషోత్తంగారు." ఇళ్ళల్లో సామాను సర్దటం చూస్తున్న మూడు వాటాల్లో నిశ్చయం "ఇదేమిటండీ" అని పురుషోత్తంగార్ని ప్రశ్నించారు.

"ఏముందండీ! ఏదో పెద్దవారు కాస్త్రిగారు బాధ్యత స్వీకరిస్తారని నే నంటే—కాదని ఆయన యిల్లు ఖాళీ చేస్తున్నారు—" అన్నారు.

"ఆలాగ—" అన్నాడు ..

ఇల్లు ఖాళీచేసి మరచెంబుతో బయటకు వస్తున్న జానకి మాత్రం "యేమిటండీ" అంటూ తర్క వయిన చూచింది.

"అంతేలే! ఇంటాయనకు రెండు నాలుకలున్నాయ్! ఇష్ట మొచ్చినట్లు పరిస్థితులను బట్టి మాట్లాడుతుంది ఒకప్పుడు—దూరంగా వుంచిన కాస్త్రిగారిప్పుడు కావలసివచ్చాడు. స్వార్థం కోసం, నాలుకలు మార్చే వాళ్ళ యిళ్ళల్లో వుండటం కంటె. బాధ్యతతో ఒకవారి గుడిసెలో వుండటం మంచిది—అన్నాడు నరసింహారావు.

పురుషోత్తంగారు తెల్లబోయారు మూడు వాటాల్లో వున్న స్త్రీ పురుషులూ ఒక్కచెట్టున వున్నారు

నరసింహారావు వచ్చేస్తూ మీరు నవ్వకండి! నవ్వండి అన్నట్లు మీకు ఇంటి అద్దె యివ్వాలిగా! స్వార్థంకోసం మీ రెటువంటి పనయినా చేస్తారు. రేపు ఆఫీసులో కన్పిస్తే యీ రోజు వరకూ అయిన అద్దె యిచ్చేస్తాను - నెలవు అన్నాడు.

"నాకు అద్దె యివ్వక్కర్లేదు లెండి"—అన్నాడు బంగారుమూతి పెట్టుకొని పురుషోత్తంగారు

ఇళ్ల బయలుదేరాయి. కని విరగడయింది అన్నాడు. కాస్త్రి అంతా ఒక్కసారి నవ్వాడు. కాని, పురుషోత్తంగారు మాత్రం లోపల అనుకొన్నాడు, వాటా మంచివాళ్ల స్వార్థంతోపంయిలా సంతరించాడనిని.

ఒక్క నిమిషం అనుకోండి..

.... ప్రమాదవశాత్తు — కావాలంటే, దైవికమే అనండి — మీ బుల్లి కూతురు ప్రపంచంలో ఏకాకి అయిందనుకోండి ....

ఆమె ఏ ప్రజాసంస